క్లుప్తంగా

జిల్లాలో మోస్తరు వర్షాలు

సిరిసిల్ల: జిల్లా అంతటా సోమవారం ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. వీర్నపల్లిలో అత్యధికంగా 10.8 మిల్లీ మీటర్ల వర్షం పడగా అత్యల్పంగా బోయినపల్లిలో 1.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. రుద్రంగిలో 10.2, చందుర్తిలో 3.3, వేములవాడ రూరల్‌లో 1.5, వేములవాడలో 4.2, సిరిసిల్లలో 10.3, కోనరావుపేటలో 4.7, ఎల్లారెడ్డిపేటలో 4.4, గంభీరావుపేటలో 7.9, ముస్తాబాద్‌లో 8.2, తంగళ్లపల్లిలో 7.4, ఇల్లంతకుంటలో 8.0 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

బ్రేక్ దర్శనం కౌంటర్ తనిఖీ

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థం సోమవారం ప్రారంభించిన బ్రేక్ దర్శనం కౌంటర్‌ను ఆర్డీవో రాజేశ్వర్ ఆకస్మిక చేశారు. మొదటిరోజు బ్రేక్ దర్శనం ద్వారా 96 టిక్కెట్లు ద్వారా రూ.28,800 ఆదాయం సమకూరిందని ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు వివరించారు.

మంగళ్లపల్లి రోడ్డుకు మరమ్మతు


రోడ్డుపై మట్టి పోయిస్తున్న శరత్

కోనరావుపేట: నడిచేందుకు వీల్లేకుండా ఉన్న మంగళ్లపల్లి రహదారికి సోమవారం మరమ్మతులు చేపట్టారు. గ్రామానికి తారురోడ్డు లేక గ్రామస్తులు, ఇతర గ్రామాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డంతా బురదమయంగా మారి గుంతలు ఏర్పడటంతో రవాణా మరింతగా కష్టమవుతోంది. నిధులు మంజూరు చేయించాలని కొన్నేళ్లుగా కోరుతున్నా మంజూరు కావడంలేదు. దీంతో మాజీ ఉపసర్పంచ్ శరత్ సొంత నిధులు సుమారు రూ.లక్షతో రోడ్డుపై మొరం పోయించి చదును చేయించాడు.

తల్లిపాలే బిడ్డకు మేలు

కోనరావుపేట: తల్లిపాలే బిడ్డకు మేలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కనకమ్మ అన్నారు. మండలంలోని మర్తనపేట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ధర్మారంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. గ్రామ ప్రత్యేకాధికారి వెంకట్రామమ్మ, మాజీ సర్పంచ్ వెన్నమనేని వంశీకృష్ణరావు, నాయకులు ఐదరి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు సునీత రమాదేవి, ఏఎన్‌ఎం బుజ్జి, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ ఓపెన్ చేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో డైనింగ్ హాల్ మంజూరైందని, నిర్మాణ పనులను అదే గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ తీసుకొని పూర్తిచేశారన్నారు. అయితే తనకు పనిచేసిన బిల్లు వచ్చేవరకు అందులోకి విద్యార్థులు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళల రక్షణే లక్ష్యం

వేములవాడఅర్బన్: మహిళల రక్షణ కోసమే షీ టీమ్ పనిచేస్తుందని షీటీమ్ ఏఎస్సై ప్రమీల అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీమ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో, విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు గురైతే సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయాల్లో నేరుగా 8712656425 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌కుమార్ శర్మ, అంజయ్య, శేఖర్, భరత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సంతోష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నాయకులు

వీర్నపల్లి: మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా కలిశారు. సంబంధిత అధికారులతో మాట్లా డి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. మాజీ సర్పంచ్ దినకర్, రాములు నాయక్ , తిరుపతి యాదవ్ , సంతోష్ నాయక్ తదితరున్నారు.

ప్రొటోకాల్ పాటించరా ?

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే, ఎంపీతో పాటు ప్రజాప్రతినిధుల ఫొటోలు ఏర్పాటుచేయక ప్రొటోకాల్ విస్మరించారని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్‌తో వాగ్వాదానికి దిగారు. చివరకు కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాగా పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ అధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, మెప్మా సిబ్బందితో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. అవగాహన ర్యాలీలు చేపట్టారు. డెప్యూటీ డైరెక్టర్ సాయినాథ్, ఫణీంద్ర పాల్గొన్నారు.


బోయినపల్లి: ర్యాలీలో పాల్గొన్న జెడ్పీ సీఈవో గీత, తదితరులు



తంగళ్లపల్లి: ఇందిరమ్మకాలనీలో ర్యాలీ తీస్తున్న గ్రామస్తులు

‘స్వచ్ఛదనం - పచ్చదనం’తో గ్రామాల అభివృద్ధి

• జెడ్పీ సీఈవో గీత

బోయినపల్లి: స్వచ్ఛదనం-పచ్చదనంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జెడ్పీ సీఈవో మచ్చ గీత పేర్కొన్నారు. మండలకేంద్రంలోని హైస్కూల్ నుంచి బస్టాండ్ అంబేడ్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకోసం ఈనెల 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీడీవో బీమా జయశీల, ఈజీఎస్ ఏపీఓ సబిత, పీహెచ్‌సీ వైద్యాధికారిణి రేణుక, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేములవాడ: స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్‌చైర్మన్ బింగి మహేశ్, కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీపుర్లు పట్టి రోడ్డును ఊడ్చారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: సిరిసిల్ల పట్టణం నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ‘స్వచ్ఛదనం-పచ్చదనం’ కార్యక్రమంలో భాగంగా నెహ్రూనగర్ వీధుల మీదుగా విద్యార్థులు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు గణేశ్ ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, జగన్, నందిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

తంగళ్లపల్లి: మండలంలోని 30 గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా గ్రామాల స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులు పరిసరాలు శుభ్రం చేశారు. ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేని పర్శరాములు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండంలోని అన్నిగ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రంగంపేటలో ప్రత్యేకాధి కారి మారుతి రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చర్యలు తీసుకుంటాయని ప్రత్యేకాధికారి అవగాహన కల్పించారు. ఆర్‌ఐ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, మాజీ సర్పంచ్ నందగిరి లింగం, పాల్గొన్నారు.

కోనరావుపేట: స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై మండలంలోని అన్నిగ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీల్లో ర్యాలీలు, సమావేశాల్లో గ్రామ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు. కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పలుశాఖల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ వీవోఏలు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. దమ్మన్నపేటలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి రాఘవేందర్, పాల్గొన్నారు.


చందుర్తి ప్రాథమిక పాఠశాలలో చీపురుపట్టి ఊడుస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా మండలస్థాయి అధికారులు చీపుర్లు పట్టి ఊడ్చారు. చందుర్తి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మండల ప్రత్యేకాధికారులు రవీందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశకార్యకర్తలు పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు.

ఆలయాలకు శ్రావణ శోభ

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో శ్రావణమాసం సందడి మొదలైంది. శ్రావణమాసం మొదటి సోమవారం కావడంతో అన్ని వైష్ణవ, శైవ, ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. పట్టణంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, శివనగర్ శ్రీరాజరాజేశ్వర ఆలయంతో పాటు శివాలయాలు, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీలు, అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మామిడిపల్లిలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వేములవాడ దత్తత దేవాలయమైన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో స్వామివారి అష్టోత్తర శతనామాలి, శ్రీచక్ర సహిత అమ్మవారి అష్టోత్తర శతనామాలి, శ్రీ సరస్వతి దేవి అమ్మవారి అష్టోత్తర శతనామావలి నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తిరునహరి కృష్ణస్వామి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ దేవయ్య ఉన్నారు.


సిరిసిల్ల టౌన్: శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బీజేపీ నాయకుల మాటలు హాస్యాస్పదం

వేములవాడ: పదేళ్లుగా పాలనలో ఉన్న బీజేపీ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీమ్‌లో చేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మొదటిసారి బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించడాన్ని అభినందించాల్సిపోయి, ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజన్న ఆలయానికి రూ.50 కోట్లు కేటాయించడం పట్ల తెలంగాణచౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు సోమవారం క్షీరాభిషేకం చేశారు. నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, సాగారం వెంకటస్వామి, అజయ్, కూరగాయల కొమురయ్య, రమేశ్, కనికరపు రాకేశ్, ం కుమార్, పులి రాంబాబు, ముప్పిడి శ్రీ నివాస్, గూడూరి మధు, అన్నారం శ్రీనివాస్, సా బీర్, రాము, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, తోట రాజు, బొజ్జ భారతి, కొక్కుల బాలకృష్ణ, నాగుల విష్ణు, దైత కుమార్, తదితరులు పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్త వార్తలు

• ఆహ్వానించకుండా అవమానపరుస్తారా ?

వేములవాడ: రాజన్న ఆలయంలో సోమవారం నిర్వహించిన బ్రేక్ దర్శనం ప్రారంభోత్సవానికి తమను ఆహ్వానించకుండా అవమాన పరచారంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరును నిరసిస్తూ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, గోలి మహేశ్ ఈవో ఆఫీస్ ఎదుట బైఠాయించారు. వారు మాట్లాడుతూ ఈవో తమకు గుర్తింపునివ్వడంలేదన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ వారి సంఘీభావం ప్రకటించారు. విషయం తెలుసుకున్న ఈవో వినోద్‌రెడ్డి అక్కడికి చేరుకుని తమ సిబ్బంది ద్వారా సమాచారం చేరవేయాలని ఆదేశించానని, చిన్న గ్యాప్‌తో సమాచారం అందలేదన్నారు. తమ తప్పిదాన్ని అర్థం చేసుకోవాలని కోరడంతో వారంతా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

• దివ్యాంగులకు ఉపకరణాల ఎంపిక శిబిరాలు

బోయినపల్లి: దివ్యాంగులు, వయోవృద్ధులకు సాయం అందించేందుకు ప్రభుత్వం ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాలు నిర్వహిస్తోందని జెడ్పీ సీఈఓ మచ్చ గీత పేర్కొన్నారు. సుమారు 50 మంది దివ్యాంగులు, వయో వృద్ధులు పాల్గొన్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మిరాజం తెలిపారు. తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో బీమా జయశీల, వేములవాడ, సిరిసిల్ల సీడీపీఓలు సౌందర్య, సబిత, ఏసీడీపీవో సుచరిత దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు, పోషణ్ అభియాన్ టీం, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

• ఘనంగా శివలీలా విలాసం ప్రవచనం

వేములవాడ: రాజన్న ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా పూజ్యా శ్రీ బాల బ్ర హ్మానంద సరస్వతి నైమిశారణ్యం పీఠం వారితో శివలీల విలాసం ప్రవచనాలు, స్వామివారి ఓపెన్ స్లాబ్‌లో నిర్వహించారు. ఆలయ ఈవో కొ ప్పుల వినోద్‌రెడ్డి స్వామివారికి పూలమాల వేసి ఆహ్వానించారు. అనంతరం ప్రసాదాలు అందించారు.

• లిఖితకు అభినందన

బోయినపల్లి: మండలకేంద్రానికి చెందిన మొగులోజి మానస గంగాచారి దంపతుల కూతురు మొగులోజి లిఖిత తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట నాలుగో తరగతి ప్రవేశానికి ఎంపికై ంది. సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించి రూ. 5వేలు ప్రోత్సాహకంగా అందించారు. ఆనంద్ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ బిల్ల ఆనందం, ప్రిన్సిపాల్ బిల్ల చంద్రమౌళి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఎండీ. బాబు, నక్క శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

• కోర్టు ఏజీపీకి సన్మానం

కోనరావుపేట: సిరిసిల్ల కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన కీసరి శ్రీనివాస్‌ను మండలంలోని నాగారం గ్రామస్తులు, రైతు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన శ్రీనివాస్ సిరిసిల్ల కోర్టు ఏజీపీగా ఇటీవల నియమితులయ్యారు. గ్రామానికి తొలిసారి రాగా రైతు కమిటీ అధ్యక్షుడు దుంపెట నాగరాజు ఆధ్వర్యంలో సన్మానించారు.

• బియ్యం పట్టివేత

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. ముస్తాబాద్‌కు చెందిన పర్వతం పున్నీ తన ట్రాలీ ఆటోలో బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వాహనాన్ని ఠాణాకు తరలించామన్నారు.

• ‘నెరవేరిన మాదిగల ఆకాంక్ష’

ఎల్లారెడ్డిపేట: ఏబీసీడీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు సుదీర్ఘ పోరాటం చేశారని, ఎట్టకేలకు వారి ఆకాంక్ష నెరవేరిందని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ అన్నారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఘనంగా సన్మానం

సిరిసిల్ల: జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్తగా (డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్, హెల్త్ సర్వీసెస్)గా నియమితులైన ప్రముఖ డాక్టర్ పి.పెంచలయ్యను సోమవారం సిరిసిల్ల పట్టణ ప్రముఖులు సన్మానించారు. సిరిసిల్ల ప్రాంతంలో నాలుగు దశాబ్దాలుగా వైద్యసేవలందిస్తున్న ఆయనను వేములవాడ ప్రాంతీయ ఆస్పత్రి పర్యవేక్షకుడిగా డీసీహెచ్‌ఎస్‌గా ప్రభుత్వం ఇటీవల నియమించింది. ఆయన కార్యాలయంలో సిరిసిల్ల పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ గాజుల బాలయ్య, సిరిసిల్ల సింగిల్‌విండో డైరెక్టర్ గడిల సురేశ్, సన్మానించారు.

ఖబ్రస్థాన్‌కు స్థలం కేటాయించాలి

ఎల్లారెడ్డిపేట: ముస్లిం మైనార్టీలు మృతిచెందితే ఖననం చేసేందుకు స్థలం కేటాయించాలని ముస్లిం కమిటీ అధ్యక్షుడు జహంగీర్, ప్రధాన కార్యదర్శి వాజీద్‌లు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌కు వినతిపత్రం అందించారు. మండలకేంద్రంలోని కిషన్‌దాస్‌పేటలో ఖబ్రస్థాన్‌కు స్థలం లేకపోవడంతో ఎవరైనా చనిపోతే ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. స్పందించిన అదనపు కలెక్టర్ ప్రజావాణిలో పాల్గొన్న తహసీల్దార్ అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్తలుగా ఎదగాలని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం జితేంద్ర, కో– ఆర్డినేటర్ సీహెచ్ రాంబాబు అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నాసా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.రాజిరెడ్డి, డీన్ సీహెచ్ విజయ్‌కుమార్, నాసా ఇన్‌చార్జి రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలమహానాడు నాయకుల నిరసన

గంభీరావుపేట: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ మాల మహానాడు నాయకులు సోమవారం మండలకేంద్రంలో నిరసన చేపట్టారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును పునః పరిశీలించాలని కోరారు. ఈనెల 11, 12 మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల.. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి, బండ రమేశ్, పాల్గొన్నారు.

మురుగునీటి సమస్య పరిష్కారానికి సర్వే



ముస్తాబాద్: పట్టణంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి పంచాయతీరాజ్, నీటిపారుదలశాఖ డీఈఈలు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మురుగునీరు మానేరు కెనాల్‌లో కలవకుండా చేపట్టే చర్యలపై సర్వేచేసినట్లు తెలిపారు. కొత్త బస్టాండ్, సెస్ కార్యాలయం నుంచి ఉన్న మురుగుకాల్వలను కెనాల్‌లో కలవకుండా ప్రత్యామ్నాయ చర్యలపై స్థల పరిశీలన చేశామన్నారు. మానేరు కెనాల్ వెంబడి కాల్వలు నిర్మించకుండా, ప్రత్యామ్నాయంగా ముస్తాబాద్ మురుగుకాల్వలను బుగ్గవాగులో కలిసేవిధంగా అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. ఏఈలు ఇనాయతుల్లా, వంశీకృష్ణ తదితరులున్నారు.


కోనరావుపేట మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట ఉన్న గుంతతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు ఆరోగ్యకేంద్రం, మరోవైపు పోలీస్‌స్టేషన్ ఉండడంతో రోజూ ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. బురదనీటి గుంతతో నిత్యం ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

– సుంకరి మధు, కోనరావుపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9299995088

బహుమతులు అందజేత

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదో తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించారు. మూలవాగు మిత్ర మండలి ఆధ్వర్యంలో 2023–24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5వేల చొప్పున అందించారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. హెచ్‌ఎం శ్రీనివాస్, నాయకులు మాట్ల అశోక్, జింక సుధాకర్, కుమ్మరి దిలీప్, జింక శ్రీనివాస్, మిత్రమండలి సభ్యులు మోతె దేవిరెడ్డి, పాల్గొన్నారు.

వైద్యశిబిరం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నేషనల్ హ్యూమన్ రైట్స్, సురసుర చెస్ట్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ హెల్త్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యుడు సురసుర రాధాకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్బర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం శ్రావణమాసం ప్రారంభం కావడంతో భక్తుల రద్దీ కొనసాగింది. రాజన్న వసతి గదుల సమాచారం ఇలా ఉంది.

కాంప్లెక్స్ పేరు	మొత్తం	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	08	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	56	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	04	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	05	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	55	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	112	560
నందీశ్వర సూట్స్	08	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	94	448
పార్వతీపురం స్పెషల్	56	672
పార్వతీపురం సాధారణ	54	336

– వేములవాడ

కేటీఆర్ వల్లే వస్త్ర పరిశ్రమకు గడ్డుకాలం

సిరిసిల్లటౌన్: ఎమ్మెల్యే కేటీఆర్ నిర్వాకంతోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ గడ్డుకాలం ఎదుర్కొంటుందని నియోజకవర్గ ఇన్‌చార్జి కే.కే. మహేందర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్ల స్పిన్నింగ్ మిల్లును నడిపిస్తే ఇప్పుడు అందులో సుమారు 1200 మంది మహిళలకు ఉపాధి అందేదని దానికి రియల్‌ఎస్టేట్‌గా మార్చి అనుయాయులకు తెగనమ్ముకున్నారన్నారు. కేటీఆర్ విధానాలతో సిరిసిల్లలో తయారయ్యే కేస్మిట్, పాలిస్టర్ గుడ్డ ఉత్పత్తి పరిశ్రమలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయన్నారు. నేత కార్మికులు 14రోజులు దీక్షలు చేస్తే వారి వద్దకు కేటీఆర్ ఎందుకు రాలేదని, వారికి మద్దతుగా ఆమరణ దీక్ష ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ బకాయిలు పూర్తిస్థాయిలో చెల్లిస్తామని, కరెంట్ సబ్సిడీపై న్యాయం చేస్తామని స్పష్టంచేశారు. టీపీసీసీ నాయకుడు నాగుల సత్యనారాయణగౌడ్, నాయకులు గడ్డం నర్సయ్య, యెల్లె లక్ష్మీనారాయణ, గోనె ఎల్లప్ప, రెడ్యానాయక్, బీమారం శ్రీనివాస్, బొప్ప దేవయ్య, గుండ్లపెల్లి గౌతమ్, నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని మొదటివార్డు రగుడులో ముని అఖిలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బూర నాగరాజు, వంగ మల్లేశం, ఎలుక తిరుపతి, సిరిసిల్ల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లి, రాచర్లగొల్లపల్లి, రాజన్నపేటలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నాయకులు అందించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నాయకులు దేవారెడ్డి, కొత్తపల్లి దేవయ్య, కొండ ఆంజనేయులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి, బంజేరులో బీఆర్‌ఎస్ నాయుకుల ఆధ్వర్యంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వన్‌పల్లిలో నాయుడు రవికి రూ.21 వేలు, కేలోత్ మంగ్యకు రూ.54 వేలు, జింక శంకర్‌కు రూ.15వేలు, తండగొండ ప్రేమలతకు రూ.14 వేలు, ఆకుల మల్లేశంకు రూ.5,500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. బంజేరులో బట్టు కల్యాణికి రూ.12 వేలు, కన్నం బాబుకు రూ.60 వేలు, కన్నం రాజుకు రూ.14, 500, మునిగె ఎల్లవ్వకు రూ.19,700 విలువైన చెక్కులు అందించినట్లు తెలిపారు.బీఆర్‌ఎస్ నాయుకులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి చెక్కులు అందించారు.


వీర్నపల్లి: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎస్సైకి సన్మానం

ముస్తాబాద్: ముస్తాబాద్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గణేశ్‌ను మండలగౌడ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కొండ యాదగిరి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది రామచంద్రం, నాయకులు కదిరె సత్యనారాయణ, బాలాగౌడ్, బాలాగౌడ్, పల్లె తిరుపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

వేములవాడ: పట్టణంలోని భగవంతరావునగర్‌కు చెందిన అంజయ్య కొన్నేళ్ల క్రితం మృతిచెందాడు. ఆయన కూతురు వివాహానికి పట్టణానికి చెందిన మంచాల కైలాసం కుటుంబ సభ్యులు సోమవారం పుస్తెమెట్టెలు పట్టుచీర, బియ్యాన్ని పెళ్లి కూతురు అక్క లావణ్యకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మోటూరి మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

సిరిసిల్ల అర్బన్: సీపీఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కేరళలోని వయనాడ్‌లో మృతిచెందగా వరద బాధితుల కోసం వి రాళాలు సేకరించినట్లు సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు కోడం రమణ అన్నారు. సీపీఎం నా యకులు సురం పద్మ, అన్నల్‌దాస్ గణేశ్, సత్యం, పాల్గొన్నారు.